




Regd.No : AP-03-0000025

# సింహగర్జన

www.simhagarjana.com








ప్రచురణ : పిఠాపురం సంపుటి : 2 సంచిక : 644 ఎడిటర్ : డా. సునీల్ కుమార్ యాండ్ర గురువారం 22 జనవరి 2026 పేజీలు : 4 వెల : అమూల్యం


## ప్రపంచ ఆర్థిక సదస్సులో యూఏఈ మంత్రితో సీఎం చంద్రబాబు భేటీ



స్విట్జర్లాండ్ లోని దావోస్ లో ప్రపంచ ఆర్థిక సదస్సు (ఔజుఖీ) వేదికగా ఆంధ్రప్రదేశ్‌కు భారీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) విదేశీ వాణిజ్య శాఖ మంత్రి డాక్టర్ థాని బిన్ అహ్మద్ అల్ జయేదీతో బుధవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలను వివరిస్తూ, పలు కీలక రంగాల్లో భాగస్వామ్యం కావాలని యూఏఈని ఆహ్వానించారు. ఈ భేటీలో ప్రధానంగా ఏపీలో 'దుబాయ్ ఫుడ్ క్లస్టర్' ఏర్పాటు ప్రతిపాదనపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు.

### ప్రభుత్వ చిత్త శుద్ధినీ ఎందుకు

# బహీనపరుస్తున్నారు...?

**- ఇవి కుట్రపూరిత నడతా..? - కూటమి ప్రభుత్వం పై కుటిల నీతా...?**

అధహ గతికి చేరిన ఆంధ్ర పరిస్థితిని చక్కదిద్దుతూనే ప్రజలకు చేయూతను ఇచ్చే పథకాలను అమలు చేస్తున్నారు. మరో ప్రక్క ప్రజా సమస్యల, మౌలిక వసతుల కల్పనకు సచివాలయాల్లో సిబ్బందిని సిద్ధం చేసి పనులు అమలు చేసే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నారు. అనేక దిగ్గజ కంపెనీలను ఆంధ్రాకు ఆహ్వానించి, తగిన వసతులు కల్పించడంలో వేగంగా చర్యలు తీసుకుంటున్నారు. అందుకే వేల కోట్ల పెట్టుబడులు వరదలై చేరుకునే దిశగా అడుగులు వేశారు. అతుకుల బొంతలా, అప్పుల భారంతో ఈ ప్రాంతం ఏమైపోతుందా..? అనే అనుమానాలను పటాపంచలు చేస్తూ కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తోంది. కిట్టని వాళ్ళు పుట్టెడు వంకలు పెడుతున్నారు. పాలనలో ఇటు అభివృద్ధి, సంక్షేమం ఏకకాలంలో జరిగే విధంగా అధికారులను ఎప్పటికప్పుడు సమాయత్తం చేస్తున్నారు. కానీ గతపాలనలో పాలకులను, వారి తీరును అనుసరిస్తూ పబ్బం గడిపేసిన కొందరు అధికారులు నేటికి నాటి చతురతను కొనసాగించడం ప్రభుత్వ చిత్తశుద్ధిని అపహాస్యం చేసినట్టే..! పాలనను సక్రమ మార్గంలో కొనసాగించే క్రమంలో ప్రజా ధనాన్ని జీతాలుగా అనుభవించే జిల్లా అధికారులు కూటమి ప్రభుత్వానికి పేరువస్తుంది అని... అలా జరగకుండా చేయాలనే కుట్ర కోణం కూడా కొన్ని శాఖల్లో ఇప్పటికీ కానవస్తుందని మేధావులు, ప్రజలు భావిస్తున్నారు. అన్యాయం జరిగిందని, న్యాయం చేయండి మహాప్రభో అని వేడుకుంటే.. తప్పు చేసినవాడిపై విచారణ చేసి వాడి నకిలీ తనాన్ని బట్టబయలు చేయాల్సిన అధికారులు తమ విధులను దుర్వినియోగం చేస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. అధికారులు చిత్తశుద్ధితో ఆంధ్రా అభివృద్ధికి ప్రభుత్వంతో పోటీపడి నిఖార్సైన సేవలు అందిస్తే భావి భారతావనిలో ఆంధ్ర ప్రాంతం పరిశ్రమల ఏర్పాటుతో నిరుద్యోగాన్ని, అన్ని రంగాలలో ప్రధానంగా నిలుస్తుంది అనడంలో అతిశయోక్తి కానే కాదు.

- బత్తుల ప్రకాష్ బాబు
సబ్ ఎడిటర్, సింహగర్జన తెలుగు ఈ దిన పత్రిక

## అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలకు...నో పే!

-: అయ్యన్నపాత్రుడు
-స్పీకర్ల మహాసభలో అయ్యన్నపాత్రుడు కీలక వ్యాఖ్యలు
-'నో వర్క్.. నో పే' విధానం అమలు చేయాలన్న అయ్యన్న
-సభకు రాకుండా జీతాలు తీసుకోవడం సరికాదని వ్యాఖ్య




# భూముల మార్కెట్ విలువను మరోసారి పెంచిన ఏపీ ప్రభుత్వం

ఆంధ్రప్రదేశ్‌లో భూముల మార్కెట్ విలువలను రాష్ట్ర ప్రభుత్వం మరోసారి పెంచింది. సవరించిన భూముల మార్కెట్ విలువలు ఫిబ్రవరి 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నట్లు రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్ మెమో జారీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది రెండోసారి భూముల మార్కెట్ విలువల పెంపు కావడం గమనార్హం. గత ఏడాది కొత్త జిల్లాలు, వాణిజ్య ప్రాంతాలు, అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లో భూముల మార్కెట్ విలువను ప్రభుత్వం 15 శాతం కంటే ఎక్కువగా పెంచిన విషయం తెలిసిందే. భూముల మార్కెట్ విలువలు పెరగడం వల్ల ప్రభుత్వానికి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా వచ్చే ఆదాయం గణనీయంగా పెరగనుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ విభాగం ద్వారా రూ. 13,150 కోట్లకు పైగా ఆదాయం వచ్చే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రభుత్వ ఖజానాకు ఇది కీలక ఆదాయ వనరుగా మారనుందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ నిర్ణయం రియల్ ఎస్టేట్ రంగంపై ప్రత్యక్ష ప్రభావం చూపనుంది. ముఖ్యంగా పట్టణాలు, వాణిజ్య కేంద్రాలు, అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగనున్నాయి. దీంతో భూముల కొనుగోలువిక్రయాల సమయంలో ఎక్కువ స్టాంప్ డ్యూటీ చెల్లించాల్సి ఉంటుంది. అయితే, దీర్ఘకాలంలో భూముల ధరలు పెరగడం వల్ల ఆస్తుల విలువ మరింత పెరిగే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంలో ఈ నిర్ణయం కీలకంగా నిలుస్తుందని వారు పేర్కొంటున్నారు.

# లివ్-ఇన్ సంబంధాలను గాంధర్వ వివాహంతో పోల్చిన హైకోర్టు

మద్రాస్, సింహగర్జన ప్రతినిధి, జనవరి 21 : లివ్-ఇన్ సంబంధాలపై మద్రాస్ హైకోర్టు మధురై బెంచ్ సంచలన వ్యాఖ్యలు చేసింది. ఈ సంబంధాలను భారతీయ గాంధర్వ వివాహ సంప్రదాయంతో పోల్చుతూ, ఆధునికత పేరుతో మహిళలు ఈ బంధాల్లోకి వస్తున్నారని, కానీ వివాహంలో లభించే రక్షణలు ఇందులో ఉండవని న్యాయమూర్తి జస్టిస్ ఎస్ శ్రీమతి పేర్కొన్నారు. పెళ్లి చేసుకుంటానని తప్పుడు హామీ ఇవ్వడం నేరమని, సహజీవనం చేస్తున్న మహిళలకు చట్టపరమైన రక్షణ కల్పించాలని, తగిన సందర్భాలలో భార్య హోదా ఇవ్వవచ్చని తెలిపారు. వివాహం సాధ్యం కాకపోతే పురుషులు చట్టాన్ని ఎదుర్కోవాలని చెబుతూ, ఓ వ్యక్తి బెయిల్ పిటిషన్ను కోర్టు తోసిపుచ్చింది.



## పైడిపర్రులో యం.బి.యం హోమియో క్లినిక్ 8వ శాఖ ప్రారంభం

**- అతి తక్కువ ఖర్చుతో హోమియోపతి వైద్య సేవలు - పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా**







తణుకు, సింహగర్జన ప్రతినిధి, జనవరి 21 : శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం పీఠాధిపతి డా ఉమర్ ఆలీషా సద్గురువర్యులు బుధవారం తణుకు మండలం పైడిపర్రు గ్రామములో గల శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం ఆశ్రమ శాఖనందు యం.బి.యం మల్టీస్పెషాలిటీ హోమియో క్లినిక్ యొక్క 8వ శాఖను ప్రారంభం చేసారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ తణుకు పట్టణ మరియు పరిసరప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలనే సంకల్పంతో ఇప్పుడు పైడిపర్రు గ్రామంలో యం.బి.యం మల్టీస్పెషాలిటీ హోమియో క్లినిక్ ను ప్రారంభించారాని, ఈ క్లినిక్ నందు నిష్ణాతులైన హోమియో వైద్య నిపుణులచే అతి తక్కువ ఖర్చుతో హోమియోపతి వైద్య సేవలు అందిచబడతాయని, అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భముగా యం.బి.యం మల్టీస్పెషాలిటీ హోమియో క్లినిక్ చీఫ్ కన్సల్టెంట్ ప్రొఫెసర్. డా పింగళి ఆనంద కుమార్ మాట్లాడుతూ క్లిష్టమైన మరియు దీర్ఘకాలిక వ్యాధులకు హోమియోపతి వైద్య విధానము ద్వారా చికిత్స అందించవచ్చు అని అన్నారు. స్పెషాలిటీ క్లినిక్స్ ద్వారా క్యాన్సర్, సంతాన సాఫల్యం, ఆటోఇమ్యూన్ వ్యాధులు, ఆటిజం వంటి వ్యాధులకు హోమియోపతి వైద్య విధానం ద్వారా వైద్యం అందించబడుతుందని అన్నారు. పిల్లల వైద్య నిపుణులైన డా పుల్లా ఉమా మహేశ్వరి మాట్లాడుతూ తాను ఆటిజం వ్యాధి పై విస్తృత పరిశోధన చేశారని, వారి పర్యవేక్షణలో ఆటిజం, ఏడిహెచ్డి, పిల్లలలో ప్రవర్తన లోపాలు మరియు అన్ని రకములైన చిన్నపిల్లల వ్యాధులకు చికిత్స అందించబడుతుందన్నారు. ఈ కార్యాక్రమంలో ఏ.ఎస్.ఆర్ సంస్థల డైరెక్టర్ పోలిశెట్టి శ్రీనివాస్, ఏ.ఎస్.ఆర్ బి.ఈ.డి కళాశాల ప్రిన్సిపాల్ డా శ్యామ్ బాబు, జనసేన నాయకులు మారిశెట్టి మురళి, పీఠం సభ్యులు పాల్గొన్నారు.


# జిహాద్ అంటే యుద్ధం కాదు ఆత్మసంస్కరణ, జిహాద్ : అపోహలు - వాస్తవాలు

అమరావతి, సింహగర్జన ప్రత్యేక ప్రతినిధి, జనవరి 21 : ఇటీవల కాలంలో 'జిహాద్' అనే పదం మీడియాలోనూ, సామాజిక చర్చల్లోనూ తరచుగా వినిపిస్తోంది. అయితే దీని చుట్టూ అలుముకున్న గందరగోళం అంతా ఇంతా కాదు. ఈ పదాన్ని కొందరు తమ స్వార్థ ప్రయోజనాల కోసం, హింసను సమర్థించుకోవడానికి తప్పుగా వాడుకోవడం అత్యంత శోచనీయం. ఈ నేపథ్యంలో ప్రముఖ రచయిత డాక్టర్ జీషన్ అహ్మద్ మిస్బాహి రాసిన 'అండర్‌స్టాండింగ్ జిహాద్' వంటి పుస్తకాలు ఈ అంశంపై చక్కని స్పష్టతను ఇస్తాయి. జిహాద్ అసలైన అర్థం ఏమిటి..?. 'జిహాద్' అనే అరబిక్ పదానికి మూలార్థం 'కృషి చేయడం', 'పోరాటం చేయడం' లేదా 'శ్రమించడం'. ఇది కేవలం యుద్ధం లేదా సాయుధ పోరాటం కాదు. ఇది ప్రధానంగా ఆత్మసంస్కరణ, చెడుపై ప్రతిఘటన మరియు సమాజంలో న్యాయాన్ని, శాంతిని స్థాపించడానికి చేసే నిరంతర ప్రయత్నం. ఇస్లాం ప్రకారం ఇందులో ముఖ్యమైన కోణాలు ఉన్నాయి. జిహాద్-ఎ-అక్బర్ (గొప్ప పోరాటం) ఇది అత్యంత ముఖ్యమైనది. మనిషి తనలోని చెడు కోరికలు, అహంకారం, స్వార్థంపై చేసే అంతర్గత పోరాటం. ఒక మంచి వ్యక్తిగా తనను తాను సంస్కరించుకునే ప్రయత్నం. ముజాహదా. ఆధ్యాత్మిక శాంతిని పొందేందుకు, మనసును అదుపులో ఉంచుకునేందుకు చేసే ఆధ్యాత్మిక కృషి. ఇజ్తిహాద్. మారుతున్న కాలానికి అనుగుణంగా సమస్యలను పరిష్కరించడానికి, మంచి నైతిక విలువలను నిర్ణయించడానికి చేసే మేధోపరమైన కృషి. బాహ్య జిహాద్. సమాజంలో న్యాయం, శాంతి స్థాపన కోసం చేసే కృషి. ఇది అణచివేతకు వ్యతిరేకంగా గళం విప్పడం కూడా కావచ్చు. అపోహలు మరియు వాస్తవాలు. దురదృష్టవశాత్తు, నేడు ఉగ్రవాదం కూడా జిహాద్ ముసుగు వేసుకుని చలామణి అవుతోంది. సత్యం ముసుగులో అబద్ధం ప్రచారం అవుతోంది. రచయిత చెప్పినట్లుగా.. "ఒకసారి అబద్ధం, సత్యం యొక్క బట్టలను వేసుకొని ఊరంతా తిరుగుతుంటే, జనం ఆ అబద్ధాన్నే




నిజం అనుకుంటున్నారు". జిహాద్ పేరుతో అమాయకులను బలిగొనడం ఇస్లాం బోధనలకు పూర్తిగా విరుద్ధం. యుద్ధ సమయంలో కూడా అమాయకులను, స్త్రీలను, పిల్లలను, వృద్ధులను, మరియు ప్రార్థనా స్థలాలను లక్ష్యంగా చేసుకోకూడదని ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు స్పష్టం చేశారు. పచ్చని చెట్లను కూడా నరకకూడదని వారించారు. దీనిని బట్టి శాంతికి ఎంత ప్రాముఖ్యత ఉందో అర్థం చేసుకోవచ్చు. ఆత్మసంస్కరణే నిజమైన జిహాద్ అని ఇది స్పష్టం చేస్తుంది. నేటి కాలంలో నిజమైన జిహాద్ అంటే - పేదరికాన్ని నిర్మూలించడానికి కృషి చేయడం, నిరక్షరాస్యతపై పోరాడటం, అవినీతి లేని సమాజాన్ని నిర్మించడం మరియు పర్యావరణాన్ని రక్షించడం. జిహాద్ అంటే ఇతర మతస్తులను ద్వేషించడం కాదు, వారితో కలిసిమెలిసి శాంతియుతంగా సహజీవనం సాగించడం, పరస్పర గౌరవాన్ని పెంపొందించడం. నేడు సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న అసత్య ప్రచారాలను నమ్మి యువత పెడదోవ పట్టకూడదు. ఉద్వేగాలకు లోనుకాకుండా, ఖురాన్ మరియు హదీసుల నిజమైన సారాంశాన్ని అర్థం చేసుకోవాలి. న్యాయం, శాంతి, మానవత్వ రక్షణ, అనాథలు మరియు పేదలకు అండగా నిలబడటం, సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేయడమే నిజమైన జిహాద్ అని గ్రహించాలి.

# రసజ్ఞత గల హృదయం కావాలి..!!



ఆ దృశ్యం నింగిపై గీసిన చిత్రంలా ఉంది,
ఉదయించే సూర్యుని ప్రశ్నిస్తున్నట్టుగా..
రెండు హృదయాలు
మాట్లాడుకుంటున్నట్టుగా,
కనుగుడ్ల దృశ్యంలో మౌన భాషలు
నిలిచాయి.

ఆ మొక్కజొన్న కంకిపై వాలిపోయాడు
భానుడు,
సాయంత్రం పచ్చటి గింజల్లో పరవశిస్తూ..
ఆకాశమంత నోరు తెరిచి అంగిట్లో పెట్టుకున్నట్టు,
సంధ్యా వేళ వెలుగుల పంటను చూసి
మురిసిపోయాడు.

అనంత విశ్వం చిన్న కంటిపాపలో కనిపిస్తోంది,
ఏ భూతద్దాన్ని అమర్చి పెట్టారో ఈ
మనసులో..
రెప్పపాటు వేయకుండా కాలం
కదులుతూనే ఉంది,
నింగి ఎన్ని కనుగుడ్లను తనలో
దాచుకుందో కదా!

సముద్రుడు, ఆకాశం
ముచ్చటించుకుంటున్నట్టున్నారు,
కలవని తనువులతోనే మనసులను కలుపుతూ..
నేలమ్మకు పచ్చల హారం తయారు చేసేందుకు,
ఇద్దరి మనసుల్లో ఉదయించింది వసంత కిరణం.

ఆ కొండ, ఈ నది చట్టాపట్టాలేసుకొని తిరుగుతూ,
ఎన్ని మధుర ఫలాలను ఆరగిస్తున్నాయో..
కళ్ళముందు కదిలే చిత్రాల్లా సాగిపోతూ,
ఎన్ని హృదయాలలో సౌందర్యాన్ని నింపుతున్నాయో!

చూసే హృదయంలో రసజ్ఞత ఉంటే,
ప్రతి అణువులోనూ సౌందర్యం కనిపిస్తుంది..
ఈ సృష్టి అంతా ఒక అపురూప శిల్ప లావణ్యం,
మనో దృష్టిలో ప్రతిదీ ఒక కళాత్మక చిత్రమే!

- కొప్పుల ప్రసాద్
నంద్యాల
9885066235

# ప్రపంచ ఆర్థిక సదస్సులో యూఏఈ మంత్రితో సీఎం చంద్రబాబు భేటీ

స్విట్జర్లాండ్ లోని దావోస్ లో ప్రపంచ ఆర్థిక సదస్సు (డబ్ల్యూఈఎఫ్) వేదికగా ఆంధ్రప్రదేశ్‌కు భారీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) విదేశీ వాణిజ్య శాఖ మంత్రి డాక్టర్ థాని బిన్ అహ్మద్ అల్ జయేదీతో బుధవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలను వివరిస్తూ, పలు కీలక రంగాల్లో భాగస్వామ్యం కావాలని యూఏఈని ఆహ్వానించారు. ఈ భేటీలో ప్రధానంగా ఏపీలో 'దుబాయ్ ఫుడ్ క్లస్టర్' ఏర్పాటు ప్రతిపాదనపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు.

ఈ సమావేశంలో అగ్రిటెక్, ఫుడ్ టెక్, ఆక్వా టెక్నాలజీలతో పాటు ఫుడ్ పార్కుల అభివృద్ధి, ఆహార భద్రత వంటి కీలక అంశాలు ప్రస్తావ-నకు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ, ఆక్వా, ఉద్యాన ఉత్పత్తులు అధికంగా ఉన్నాయని, వాటిని ప్రాసెస్ చేసి అంతర్జాతీయ మార్కెట్లకు తరలించేందుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. ఆహార ఉత్పత్తులను వేగంగా, సులభంగా రవాణా చేయడానికి అవసరమైన పోర్టులు, విమానాశ్రయాలు, రోడ్డు, రైలు మార్గాలతో కూడిన పటిష్టమైన నెట్‌వర్క్ ఏపీలో ఉందని తెలిపారు. అంతేకాకుండా, రాష్ట్రం గుండా వెళ్తున్న జాతీయ పారిశ్రామిక కారిడార్లు లాజిస్టిక్స్‌కు మరింత ఊతమిస్తాయని యూఏఈ మంత్రికి వివరించారు. ఈ నేపథ్యంలో యూఏఈకి చెందిన డీపీ వరల్డ్, షరాఫ్ గ్రూప్, ట్రాన్స్‌వరల్డ్, ఏడీ పోర్ట్స్, యాడ్నాక్ వంటి ప్రతిష్టాత్మక కంపెనీలు ఏపీలో పారిశ్రామిక పార్కులు నెలకొల్పే అవకాశాన్ని పరిశీలించాలని చంద్రబాబు కోరారు. ఏపీ నుంచి వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతితో పాటు, ఇక్కడే ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు స్థాపించాలని సూచించారు. పునరుత్పాదక ఇంధన రంగంలోనూ ఏపీ అపార అవకాశాలను అందిస్తోందని సీఎం తెలిపారు. రాష్ట్రంలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు యూఏఈకి చెందిన టాక్వా, మజ్దార్ వంటి కంపెనీలకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని చెప్పారు. అదేవిధంగా, ఏడీఐఏ (ఏడీఐఏ), ముబాద్లా, ఏడీక్యూ (ఏడీక్యూ) వంటి యూఏఈకి చెందిన సావరిన్ ఫండింగ్ సంస్థల ద్వారా పెట్టుబడులు పెట్టవచ్చని సూచించారు. వీటితో పాటు, ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి చేయనున్న స్పేస్, డ్రోన్ సిటీల నిర్మాణంలోనూ యూఏఈ భాగస్వామ్యం కావాలని చంద్రబాబు ప్రతిపాదించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రతిపాదనలు, వివరించిన అవకాశాలపై యూఏఈ విదేశీ వాణిజ్య మంత్రి థాని బిన్ అహ్మద్ సానుకూలంగా స్పందించారు. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అనుకూల వాతావరణాన్ని ఆయన ప్రశంసించినట్లు సమాచారం. ఈ సమావేశం ఏపీ-యూఏఈ వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని ఇరువర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.

# గుండె గదిలోని కొన్ని భావాలు

అద్భుతమైన భావాల నిధి
కరగని వసంతాల పెన్నిధి
అలలా విజృంభించే ఆశల నది
వెచ్చని ఊసులను చేరవేసే వారధి
వేవేల భావాలను నిక్షిప్తంగా దాచిన గుండె గది
ఈ కవిత్వం
కనుమరుగే అవ్వని కమనీయ తత్వం
కన్నె మనసున ఊయలలూగే భావ కవిత్వం....

కొన్ని భావాలు, కొన్ని ఆచరణలు
కొన్ని కట్టుబాట్లు, కొన్ని చెరపలేని క్షణాలు, ఎన్నో ఆశలను ఎన్నో ఆశయాలను, చెప్పలేక దాచిన అనుభూతులను, దాచి చెప్పాలని ఆరాటపడే మనసును ఉరకలెత్తిస్తూ, ఎంతో ఉల్లాసంగా దాచుకునేది మనిషి గుండె గది...
కొన్ని కవిత్వాలు చదివిన కొద్ది చదవాలి అనిపిస్తాయి, వినినిన కొద్ది వినసొంపుగా ఉంటాయి, అందులోనూ భావాన్ని అద్దుకున్న కవిత్వం కనులకు ఆకర్షణీయంగానే కాదు, మనసుకి ప్రేరణాత్మకంగా కూడా హత్తుకుపోతుంది అలాంటి కోవలోకే వస్తాయి యామిని గారి కవిత్వాలు.

- ఇక కవిత్వం విషయానికి వస్తే...

- శీర్షిక : నా కవిత

మౌనం అందమైనది
ఎన్నో జ్ఞాపకాల నిధి
మనసుని అదుపులో ఉంచుతుంది .
మదిలో మెదిలే అందమైన ఊసులు,
మనసుతెలపలేని భావాలు కనులు తెలుపుతూ,
మనసుని సమ్మోహన పారవశ్యంలో ముంచెత్తుతూ,

హృదయమున చెరిగిపోని, చెరపలేని సంతకాలు
హృదయాన్ని తాకేలా,
మరువలేని పరిమళాలు
హృదయమంతా నిండిన,
ఎన్నో భావనలు
హృదయాంతరాల్లో నిక్షిప్తమైన అనుభూతులు,

హృదిని తరచి చూచిన, ఏదో చెప్పాలని
ఎన్నో ఆశలు, మనసుని అంటిపెట్టుకుని ఉన్న
నాదైన భావంలో, భావకవిత్వంలో ఈదుతూ
అందమైన అక్షరమణులు ఎన్నో పదాలతో కూడిన
ఆణిముత్యాలకై చేసే అన్వేషణలో...

ఒక్కో అక్షరాన్ని,
అల్లాలనిన అంతరంగంలో
అలలా కదలాడే ఆలోచనలు, ప్రతిక్షణం
అందమైన అనుభవంతో కూడిన భావాలని
ప్రకృతిని ఆస్వాదిస్తూ,కొలనులో కదలాడే కలువల
కదలికల్లా
సరళమైన భాషా శైలిలో...

నవకవితలకై శ్రీకారము చుట్టమని
ప్రేరేపించి
తలంపుల్లోనూ జాలువారేది నా కవిత్వం...

- రచయిత : యామిని కోళ్ళూరు

- సమీక్ష

మౌనం అందమైనదట
మనసుని అదుపులో ఉంచుకుని ఎన్నో భావాలకు నిధిలా మారుతుందట
మదిలో మెదిలే అందమైన ఊసులు, మనసు తెలుపలేని భావాలు కనులతో తెలుపుతూ మనసుని సమ్మోహన పారవశ్యంలో ముంచేస్తుందట...

ఈదుతూ అందమైన అక్షరమణులు ఎన్నో పదాలతో కూడిన ఆణిముత్యాలకై అన్వేషణ చేస్తాయని హృదయాన్వేషణలో భాగంగా, తోడుకై పరితపించే అక్షర భాండాగారాలు మరికొన్ని అని ఎంతో అర్థవంతంగా వివరించారు రచయిత...
ఒక్కొక్క అక్షరాన్ని అల్లాలని నా అంతరంగంలో అలలా కదలాడే ఆలోచనలు, అనుభవంతో కూడిన భావాలను ప్రకృతి ఆస్వాదిస్తూ, కొలనులో కదలాడే కలువల కదలికల్లా సరళమైన భాషా శైలిలో నవ కవితలకై శ్రీకారం చుట్టమని ప్రేరేపించి తలంపుల్లోనూ
జాలువారేది కదా నా కవిత్వం అంటూ ముగించారు, నిజమే కవిత్వం కమ్మని కమనీయ కల్పతరువు, ఎన్నో వేల ఆలోచనలకు పునాది, ఎన్నో ఆశలు ఆశయాలకు దిక్సూచి, చెప్పాలనుకున్న భావాలకు ఊరట నిచ్చే వజ్రాల గని..
మనిషి మనసుని ఉరకలెత్తిస్తుంది




రచయిత : యామిని కోళ్ళూరు
సమీక్ష : పోలగాని భానుతేజశ్రీ

ఎంత అపూర్వమైన పోలికో కదా, మనసుని ఉత్తేజపరిచే అందమైన భావాలు గుండె లోతుల్లో ఎంత వేదనను అనుభవిస్తాయో అద్భుతమైన భావాన్ని చేకూర్చి వివరించారు రచయిత...

హృదయం చెరిగిపోని చెరపలేని సంతకాలను మనసుని తాకేలా చేస్తుందని, మరువలేని పరిమళాలు హృదయం అంతా నిండిన భావనలు హృదయాంత రంగాల్లో నిక్షిప్తమైన అనుభూతులను పెనవేసుకుంటాయని, హృదిని తరచి చూచినా, ఏదో చెప్పాలని ఎన్నో ఆశలు మనసుని అంటిపెట్టు కుని ఉంటాయని, తనదైన భావంతో భావ కవిత్వంలో ఆశతో బ్రతకమని ఆరాటపడేలా చేస్తుంది
భావనలను పైకి చూపించమని ఒక్కోసారి బెదిరిస్తుంది
మొత్తానికి కవిత్వం కనుమరుగే అవ్వని అందాల జాబిలి....
ఇలాంటి మరెన్నో మనసుకి హత్తుకునే కవిత్వాలు మీరు రచించాలని, అందని చందమామను కూడా అందుకునేలా చేసే మీ అక్షర భావజాలంతో మా మనసులను ఉత్తేజ పరచాలని, మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

- సమీక్ష : భాను తేజశ్రీ పోలగాని

# అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలకు...నో పే!

వైసీపీ ఎమ్మెల్యేలను పరోక్షంగా ప్రస్తావిస్తూ ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి హాజరు కాని ఎమ్మెల్యేలకు 'నో వర్క్.. నో పే' విధానం అమలు చేయాల్సిందే అని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీకి రాకుండా జీతాలు ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. ఉత్తరప్రదేశ్‌లో నిర్వహించిన స్పీకర్ల మహాసభలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజల పట్ల శాసన వ్యవస్థకు ఉన్న జవాబుదారీతనం అంశంపై అయ్యన్నపాత్రుడు కీలక ప్రసంగం చేశారు. ఎమ్మెల్యేలు ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులని, అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడం వారి ప్రాథమిక బాధ్యత అని స్పీకర్ గుర్తు చేశారు. ప్రజలు నమ్మకంతో ఎన్నుకుని పంపిన ప్రతినిధులు సభకు రాకుండా జీతాలు తీసుకోవడం సరికాదని స్పష్టంగా చెప్పారు. శాసనసభ కార్యకలాపాల్లో పాల్గొన్నప్పుడే ప్రజల సమస్యలు చర్చకు వస్తాయని అన్నారు. ఈ అంశంపై లోక్‌సభ స్పీకర్‌తో పాటు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్పీకర్లు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అయ్యన్నపాత్రుడు కోరారు. శాసనసభ వ్యవస్థను మరింత బాధ్యతాయుతంగా మార్చాలంటే ఇలాంటి సంస్కరణలు తప్పనిసరిగా అవసరమని అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యేల హాజరు తప్పనిసరిగా ఉండేలా 'నో వర్క్.. నో పే' విధానం అమలైతే, శాసనసభ పనితీరు మెరుగుపడుతుందని, ప్రజల విశ్వాసం మరింత బలపడుతుందని స్పీకర్ పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనపై దేశవ్యాప్తంగా విస్తృత చర్చ జరగాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

## మృతదేహాలకు నివాళులు అర్పించిన ఉలిగయ్య కుమారులు

## - సతీష్ నాయుడు, సురేష్ నాయుడు

కౌతాళం కర్ణాటక రాష్ట్రంలోని సింధనూర్ లో మంగళవారం రోజు జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కౌతాళం మండలంలోని గుడికంబాలి, మదిరే - పొదలకుంట, కుంటనహాల్ గ్రామానికి చెందిన యువకులు పనినిమిత్తం కర్ణాటకకు వెళ్లి తిరిగు ప్రయాణంలో రెండు బొలెరోలు ఏడురేదురుగా వాహనాలు ఢీ కొనడంతో అక్కడికక్కడే అయిదుగురు ప్రాణాలు కోల్పోయారు ఈ విషయం తెలుసుకున్న వెంటనే యువ నాయకులు సతీష్ నాయుడు, మండలం అధ్యక్షులు సురేష్ నాయుడు వారి స్వగ్రామానికి వెళ్లి మృత దేహాలను సందర్శించి నివాళులు అర్పించారు మృతుల పట్ల శాంతి చేకూరాలని ఆశిస్తూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇస్తూ, మట్టి ఖర్చులకు తగిన ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు



# విద్యార్థుల శ్రేయస్సు ఎస్టీయూ లక్ష్యం

**- ఎస్టియు,ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ**

ఆస్పరి
ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల అభివృద్ధి కోసం పదవ తరగతి పరీక్షల ఉత్తీర్ణతలో మెరుగుదల సాధించడం కోసం రాష్ట్రోపాధ్యాయ సంఘం మరియు అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఆస్పరి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకన్న గారు ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్ గారు మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మార్చ్ 16వ తేదీ నుండి పబ్లిక్ పరీక్షల ప్రారంభమవుతున్నాయి. అందువలన పదో తరగతి చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థి పూర్తిస్థాయిలో పాస్ కావాలని ప్రతి ఒక్కరు కూడా వారు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. ఇందులో భాగంగా ఈ విద్యా సంవత్సరానికి( 2025- 26) కూడా 272 పేజీలతో కూడిన పదవ తరగతి స్టడీ మెటీరియల్ అన్ని సబ్జెక్టులు ఒకే పుస్తకంలోనే వచ్చేలాగా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అకాడమిక్ కమిటీ వాళ్లు ఎంతోమంది నిష్ణాతులైన ఉపాధ్యాయులచే రూపొందించిన ఈ బుల్లెట్ స్టడీ మెటీరియల్ పదవ తరగతి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని ప్రశంసించారు. విద్యార్థులు విద్యాప్రగతికి కృషి చేస్తున్న యస్.టి.యు ను అభినందనీయం అని అన్నారు.ప్రతి పాఠశాలకు ఈ పుస్తకాల్ని రాష్ట్రోపాధ్యాయ సంఘం దాతల సహాయంతో పంపిణీ చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు సీనియర్ నాయకులు లక్ష్మీపతి గారు ఎస్టీయూ మండల కార్యదర్శి రామాంజనేయులు గారు పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు విజయ కుమారి గారు, ఎస్టియు నాయకులు గోరంట్లయ్య గారు, పరమేష్ గారు తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామీణ ప్రజలకు దాహార్తిని తీర్చటమే లివింగ్ హోప్ మినిస్ట్రీస్ కర్తవ్యం

**- డైరెక్టర్ గూడూరు మధుబాబు సుమని.**



రేపల్లె
అభివృద్ధికినోచుకోని మారుమూల గ్రామాలలోనీ గ్రామీణ ప్రజలకు దాహార్తిని తీర్చడానికి లివింగ్ హోప్ మినిస్ట్రీస్ సేవ చేయడానికి మీ ముందుకు వస్తుందని డైరెక్టర్ గూడూరు మధుబాబు సుమని అన్నారు. బుధవారం నగరం మండలం వెనిగళ్ళ వారి పాలెం గ్రామంలో లివింగ్ హోప్ మినిస్ట్రీస్ డైరెక్టర్ గూడూరు మధుబాబు సతీమణి సుమని ఆధ్వర్యంలో పాస్టర్ కర్ర శోభన్ బాబు హోసన్నా విమోచన మందిర ఆవరణంలో నూతన త్రాగునీటి బోర్ మంచినీటి పంపును నిర్మించారు. ఈ కార్యక్రమంలో భాగంగా లివింగ్ హోప్ మినిస్ట్రీస్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ గూడూరు మత్తయ్య , పాస్టర్ పీటర్ పాలు, చర్చిసంఘస్తులు ,పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ యొక్క త్రాగునీటి పంపు ద్వారా 50 కుటుంబాలకు త్రాగునీరు అందజేయడం జరుగుతుందని వివరించారు. లివింగ్ హోప్ మినిస్ట్రీస్ వారు అభివృద్ధికి నోచుకోని మారుమూల గ్రామాలలో, పల్లెలలో కూడా త్రాగునీటి బోర్ పంపులను ఉచితంగా నిర్మించటం జరుగుతుందని వారు తెలిపారు.

## టిడిపి కార్యకర్త వారాది రాముడు మృతి పట్ల టిడిపి నేతలు సంతాపం

**-అంత్యక్రియలకు 5000 ఆర్థిక సహాయం అందించిన మిద్దె సోదరులు....**



తుగ్గలి
తుగ్గలి:మండలం పరిధిలోనే జొన్నగిరి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మాల వారాది రాముడు (56) బుధవారం అనారోగ్యంతో మృతి చెందడంతో స్థానిక టిడిపి నాయకులు మిద్దె రవికుమార్, యాదవ్, మిద్దె వెంకటేష్ యాదవ్, సంఘాల బాలన్న లు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు రాముడు మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. అలాగే మిద్దె సోదరులు 5000 రూపాయలు మృతిని బంధువులకు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వారాధి రాముడు మృతి చెందడంతో తెలుగుదేశం పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.




## నేషనల్ టైక్వాండో పోటీలకు సత్యదేవా టైక్వాండో క్లబ్ నుండి నలుగురు విద్యార్థులు ఎంపికపై హర్షం

అన్నవరం, సింహగర్జన ప్రతినిధి, జనవరి 21 : బుధవారం కాకినాడలో శ్రీ ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ వారు నిర్వహించిన నేషనల్ టైక్వాండో సీనియర్ బాలుర విభాగంలో అన్నవరం నుండి శ్రీ సత్యదేవా టైక్వాండో క్లబ్ విద్యార్థులు నలుగురు విద్యార్థులు హరికిరణ్, వెంకన్న దొర, నగేష్, వంశీ ఎంపిక అయ్యారు. ఈ కార్యక్రమానికి కాకినాడ ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ నారాయణ, రాష్ట్ర తైక్వాండో కార్యదర్శి బి.అర్జున్ రావు హాజరయ్యారు. ఈ నేషనల్ టైక్వాండో సీనియర్ బాలుర విభాగం ఎంపికలో ఒకే ఊరు నుండి నలుగు విద్యార్థులు విజయం సాధించడం పట్ల పలువురు వర్షం చేశారు. సెలెక్ట్ అయిన విద్యార్థులను శ్రీ శారద ఎడ్యుకేషనల్ సొసైటీ కరస్పాండెంట్ కృష్ణ వర్మ, ప్రిన్సిపల్ శ్రీనివాస్ మరియు గ్రామ పెద్దలు, కోచ్ కె.వి.సత్యనారాయణ అభినందించారు.

## లివ్-ఇన్ సంబంధాలను గాంధర్వ వివాహంతో పోల్చిన హైకోర్టు

మద్రాస్, సింహగర్జన ప్రతినిధి, జనవరి 21 : లివ్-ఇన్ సంబంధాలపై మద్రాస్ హైకోర్టు మధురై బెంచ్ సంచలన వ్యాఖ్యలు చేసింది. ఈ సంబంధాలను భారతీయ గాంధర్వ వివాహ సంప్రదాయంతో పోల్చుతూ, ఆధునికత పేరుతో మహిళలు ఈ బంధాల్లోకి వస్తున్నారని, కానీ వివాహంలో లభించే రక్షణలు ఇందులో ఉండవని న్యాయమూర్తి జస్టిస్ ఎస్ శ్రీమతి పేర్కొన్నారు. పెళ్లి చేసుకుంటానని తప్పుడు హామీ ఇవ్వడం నేరమని, సహజీవనం చేస్తున్న మహిళలకు చట్టపరమైన రక్షణ కల్పించాలని, తగిన సందర్భాలలో భార్య హోదా ఇవ్వవచ్చని తెలిపారు. వివాహం సాధ్యం కాకపోతే పురుషులు చట్టాన్ని ఎదుర్కోవాలని చెబుతూ, ఓ వ్యక్తి బెయిల్ పిటిషన్ను కోర్టు తోసిపుచ్చింది.

# కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన తాటి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, సింహగర్జన, జనవరి 21 : హైదరాబాద్ నందినగర్ లో మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ను నివాసంలో బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ, తొలి ట్రైకార్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తాటి వెంకటేశ్వర్లు ఆయన కుమారుడు తాటి రవి కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ సీతారామచంద్ర స్వామి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికలపై కొద్దిసేపు చర్చించారు. అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారానికి కేటీఆర్ ను రావాలని ఆయన కోరారు. అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జిగా రాష్ట్రస్థాయి నేతను నియమించాలని కేటీఆర్ ను తాటి కోరారు. కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేసి అశ్వారావుపేట మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని తాటికి కేటీఆర్ సూచించారు



# కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పరుగులు

**- ఈతకోట బ్రిడ్జి పునర్నిర్మాణానికి రూ.2.90కోట్ల నిధులు మంజూరు**

**- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



కొత్తపేట, సింహగర్జన ప్రతినిధి, జనవరి 21 : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పరుగులు పెడుతుందని, మౌలిక సదుపాయాల కల్పన మీద అధికంగా ప్రభుత్వం దృష్టి సారించిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఈతకోట వద్ద గోరింకల డ్రైన్ పై నాలుగు లైన్ల రహదారి తో కూడిన బ్రిడ్జ్ పునర్నిర్మాణానికి రూ. 2.90కోట్ల నిధులు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. నిధులు మంజూరు చేసిన నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఎమ్మెల్యే బండారు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తయ్యాక పనులు మొదలవుతాయని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ బ్రిడ్జి నిర్మాణంతో ట్రాఫిక్ సమస్యలు పరిష్కారమవుతాయని, దేవరపల్లి వైపు భారీ వాహనాలు వెళ్లడానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందని ఆయన అన్నారు. ఈతకోట నుంచి వయా దేవరపల్లి మీదుగా కొత్తపేట రావడానికి వాహనదారులకు, ప్రజలకు అనువుగా ఉంటుందని తెలిపారు.

# ఘనంగా బ్రహ్మశ్రీ గానాల రామ్మూర్తి 134 వ జయంతి వేడుకలు



మండపేట, సింహగర్జన ప్రతినిధి, జనవరి 21 : బ్రహ్మశ్రీ గానాల రామ్మూర్తి 134వ జయంతి వేడుకలు మండపేట పట్టణ మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కామాక్షి ఏకామేశ్వర స్వామి ఆలయం వద్ద కమ్యూనిటీ హాల్ లో గానాల శ్రీ రామ్మూర్తి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకల్లో మండపేట పట్టణ మండల విశ్వబ్రాహ్మణ సోదరులు అందరూ పాల్గొని విజయవంతం చేశారు. విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు తణుకు జయ చంద్ర ప్రసాద్ (జె.సి.ప్రసాద్), వీరముళ్ల శ్రీనివాసు మాట్లాడుతూ గానాల శ్రీ రామ్మూర్తి అనే వ్యక్తి విశ్వబ్రాహ్మణ కులంలో పుట్టి, విశ్వబ్రాహ్మణ కులానికి మంచి పేరు తెచ్చారని తెలిపారు. బ్రిటిష్ కాలంలో 1932లో ఆనాటి ఉమ్మడి మద్రాస్ కాలంలో విశ్వబ్రాహ్మణ కులంలో జన్మించిన బ్రహ్మశ్రీ గానాల రామ్మూర్తి బ్రిటిష్ కాలంలో ఎమ్మెల్సీగా పనిచేసిన విశ్వబ్రాహ్మణ తొలి వ్యక్తిగా ఘనత ఆయనకు చెందిందని కొనియాడారు. ఆనాటి బ్రిటిష్ కాలంలో ఓసీలుగా ఉన్న వారిని బీసీలుగా చేయాలని కృషిచేసి, బీసీ రంగంలో ప్రాముఖ్యత ఇవ్వాలని విశ్వబ్రాహ్మణులను బీసీ వర్గీకరణ చేసిన ఘనత బ్రహ్మశ్రీ గానాల రామ్మూర్తికే చెందిందని, విశ్వబ్రాహ్మణ కులానికి అరుదైన గౌరవం తెచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండపేట మండల గౌరవ అధ్యక్షుడు పట్నాల శ్రీనివాసు, కార్పెంటర్ సంఘం అధ్యక్షుడు గోడి సుబ్రహ్మణ్యం, భవిరి సత్తిబాబు, కడియం శీను, చేల్లూరి కుమార్, కోరుకొండ వీరబాబు, మైచర్ల శీను, వాడారి రాంబాబు, గోల్తి వీరబాబు తదితర విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కవిత ప్రశ్నలకు బీఆర్ఎస్ నేతలు సమాధానం చెప్పాలి - మంత్రి పొన్నం



హైదరాబాద్, సింహగర్జన ప్రతినిధి, జనవరి 21 : సింగరేణిపై బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. గత ప్రభుత్వం 30 శాతం అధిక కేటాయింపులతో టెండర్లు అప్పగించిందని ఆరోపించారు. బుధవారం హైదరాబాద్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలో ఉండగా ఎంతో అవినీతి జరిగినట్లు కవిత అన్నారని, ఆమె ప్రశ్నలకు ఆ పార్టీ నేతలు సమాధానం ఇవ్వలేదన్నారు. హిల్ట్ పాలసీలపైనా ఇలాగే ఆరోపణలు చేశారని, అసెంబ్లీలో చర్చ పెడితే బహిష్కరించి వెళ్లిపోయారని చెప్పారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించేవారిపై కఠిన చర్యలు

**- పామూరు ఎస్సై కట్టా అనూక్**

మార్కాపురం జిల్లా ప్రతినిధి, సింహగర్జన (ముత్యాల నరేష్ రెడ్డి), జనవరి 21 : బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠినమైన చర్యలు తప్పవని పామూరు ఎస్సై కట్టా అనూక్ తెలిపారు. ఈ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజా పరిశుభ్రత, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ లక్ష్యంగా సంబంధిత జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బహిరంగ మద్యం సేవన ప్రాంతాల తొలగింపు మరియు శుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు. బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, మద్యం సీసాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగిస్తూ పరిసరాలను పూర్తిగా శుభ్రపరిచారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టవిరుద్ధమని, ఇది ప్రజలకు ఇబ్బందులు కలిగించడంతో పాటు, సామాజిక శాంతికి భంగం కలిగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజా ప్రదేశాలను శుభ్రంగా, సురక్షితంగా ఉంచడమే లక్ష్యంగా ఇలాంటి చర్యలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు



# లక్ష్మీపేటలో తక్షణమే సిసి రోడ్లువేయాలనిమహిళలతో ధర్నా

**-మున్సిపాలిటీ గుత్తులు కట్టించుకుంటారు కానీ రోడ్లు వేయరా. సిపిఐ పట్టణ కార్యదర్శి జి. రంగన్న**

ఎమ్మిగనూరు జనవరి 21 టిడిపి పాత కార్యాలయం లక్ష్మీపేటలో రోడ్డు వేయించడంలో టిడిపి, వైసిపి ప్రభుత్వాలు విఫలంలక్ష్మీ పేటలో తక్షణమే సిసి రోడ్లు వేయాలని కాలనీ మహిళలతో నిరసన: సిపిఐఎమ్మిగనూరు పట్టణంలోని టిడిపి పాత కార్యాలయం లైన్ లక్ష్మీపేటలో పాడైపోయిన సిసి రోడ్ స్థానంలో నూతన సిసి రోడ్లు ను వేయించడంలో టిడిపి,వైసిపి ప్రభుత్వాలు పూర్తిగా వైపల్యం చెందాయని,స్థానిక ఎన్నికలలో కాలనీ ప్రజలు రెండు పార్టీలకు గుణపాఠం చెబుతారని సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న తెలిపారు.అనంతరం బుధవారం రోజున సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో టిడిపి పాత కార్యాలయం వెనుక లక్ష్మీపేటలో పాడైపోయిన రోడ్ల స్థానంలో కొత్త సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని కాలనీ మహిళలతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న, సిపిఐ నాయకులు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూఈ కాలనీలో గత 28 సంవత్సరాల క్రితం బివి మోహన్ రెడ్డి ఉన్న సమయంలో సీసీ రోడ్లు వేయడం జరిగిందని కాలనీ ప్రజలు గుర్తు చేశారు.ఆ కాలనీ రోడ్డు పాడై 28 సంవత్సరాలు కావస్తున్న మున్సిపల్ అధికారులు స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని మున్సిపాలిటీ పన్నులు వసూలు చేసే దాని మీద ఉన్న శ్రద్ధ ప్రజలు ఇబ్బంది పడుతున్న కాలనీలలో రోడ్లు వేయడంలో లేదని, ఈ పాడైపోయిన రోడ్డు లో అనేకమంది మహిళలు, వృద్ధులు, స్కూల్ కి వెళ్లే




చిన్నపిల్లలు,కిందపడి చేతులు ఇరగొట్టుకున్నారని ప్రధానంగా గర్భిణీ స్త్రీలు ఈ రోడ్ మార్గంలో వెళ్లాలంటే రోడ్లనే డెలివరీ అయ్యే ప్రమాదంగా ఉందని వారు తెలిపారు.ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీ నాయకులు ఈ కాలనీలో పర్యటిస్తూ నూతన రోడ్ వేస్తాము ఓట్లు వేయండి అని ప్రలోభ పెట్టి హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకోవడం జరుగుతుందని ఓట్లు వేసి, గెలిచిన తర్వాత కనీసం ఆ కాలిన వైపు రాజకీయ పార్టీ నాయకులు కన్నెత్తి చూడడం లేదని కాలనీ ప్రజలు తెలిపారు. మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి కమిషనర్ కు మరియు స్థానిక ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర్ రెడ్డి దగ్గరకు వెళ్లి మా కాలనీలో సిసి రోడ్లు వేయాలని విన్నవించిన స్పందించకపోవడం చాలా దారుణమని, కాబట్టి రాబోయే స్థానికఎన్నికలలోపు ఈ కాలనీలో నూతన సిసి రోడ్లు వేయకపోతే టిడిపి,వైసిపి పార్టీల నాయకులకు ఓట్లు వేసే పరిస్థితి ఉండదని కాలనీ మహిళలు రాజకీయ పార్టీల నాయకులను హెచ్చరించారు.

ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ స్పందించి తక్షణమే ఈ కాలనీలో నూతన సిసి రోడ్లు వేయకపోతే కాలనీ మహిళలతో పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపడతామని సిపిఐ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వీరేష్, మల్లికార్జున గౌడ్, నరసింహులు,నాగరాజు, కృష్ణ,కేశవ్,ఎల్లప్ప,నాగన్న, మరియు కాలనీ మహిళలు పాల్గొన్నారు

# అందరి దృష్టి

జోగిపేట)

మున్సిపల్ ఎన్నికలు దగ్గర పడుతుండటంతో జోగిపేటలో రాజకీయం రసవత్తరంగా మారింది. పోటీ చేయాలని ఆశించిన కొందరు ముందుగానే ఆ వార్డుల్లో పనులు చేశారు. తీరా రిజర్వేషన్లు ఫలితాలు ప్రకటించిన తర్వాత రిజర్వేషన్ మారటడంతో వారి ఆశలపై నీళ్లు చల్లినట్లు అయింది. ఎలాగైనా పోటీ చేయాలనే ఉద్దేశ్యంతో పక్కవార్డుల్లో పోటీ చేయటానికి పావులు కదుపుతున్నారు. అందోల్, జోగిపేట మున్సిపల్ పరిధిలో మొత్తం 20 వార్డులు ఉన్నాయి. జోగిపేటలో 15 వార్డులుండగా అందోల్లో 5 వార్డులు ఉన్నాయి. కాని జోగిపేటలోని 20వ వార్డుపై అందరు దృష్టి పడింది. ఈ స్థానంలో ప్రముఖ బిల్డర్ సురోత్తమ్రెడ్డి అధికార పార్టీ తరపున పోటీ చేయడానికి రంగం సిద్దం అయింది. మంత్రి ఆశిస్సుల కోసం వేచి చూస్తున్నారు. అదే వార్డుకు చెందిన వారు కావడం. రిజర్వేషన్ కలిసి రావడంతో పోటీ చేయడానికి రంగం సిద్ధం చేశాడు. జోగిపేట ప్రాంతానికి ఈయన రియల్ఎస్టేట్ను పరిచయం చేశాడు అనడం అతిశయోక్తి కాదు. గత కొంత కాలంగా ఆ వార్డులో జరిగే ఉత్సవాలకు, చిన్న, చిన్న సమస్యలకు ఆయన సహకరిస్తూ వస్తున్నాడు. వినాయకచవితి ఇతర పర్వదినాలకు వార్డులోని యూత్ పిల్లలకు ఆర్థిక సహాయం అందిస్తున్నాడు. ఆ యువకులు ఇపుడు ఆయన్ని పోటీ చేసేందుకు మరింత ఒత్తిడి చేస్తున్నారు. స్వామి వివేకానంద యూత్, వాసవియూత్ యువకులు అపుడే ప్రచారం కూడా మొదలు పెట్టారు. నామినేషన్ వేయడానికి కావల్సిన సరంజామా సిద్దం చేస్తున్నారు.. కాలనీ వాసులు కూడా ఆయనకు పూర్తిగా మద్దతు తెలుపుతున్నారు. ఆయన రంగంలోకి దిగటంతో పోటీ చేయాలని కొద్దిరోజులుగా ఎదురు చూస్తున్న వారు పోటీ చేయడం విరమించుకున్నారు. సురోత్తమ్రెడ్డి రంగంలోకి దిగడంతో కాంగ్రేస్ పార్టీకి మరింత కలిసి వచ్చే అవకాశాలున్నాయని రాజకీయ విశ్వేషకులు అభిప్రాయపడుతున్నారు.



## శ్రీకాకుళం పట్టణంలోని కార్గిల్ పార్క్ను సుమారు రూ.2 కోట్ల రూపాయల సుడా నిధులతో సుందరీకరణ చేసి అభివృద్ధి చేయనున్నట్లు ప్రణాళికలు రూపొందించబడుతున్నాయి.

శ్రీకాకుళం జనవరి 21ఈ నేపథ్యంలో శ్రీకాకుళం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ాఖణూా) చైర్మన్, శ్రీకాకుళం పార్లమెంట్ ఇన్చార్జ్ కొరికాన రవికుమార్ కార్గిల్ పార్క్ను సందర్శించి అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భనలో సుడా సీనియర్ ఇంజనీర్ సుగుణాకర్ పాటు ప్లానింగ్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొని, ప్రతిపాదిత అభివృద్ధి పనులు, సుందరీకరణ ప్రణాళికలపై చర్చించారు.పార్క్ను ప్రజలకు మరింత ఆహ్లాదకరంగా, వినోదాత్మకంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు

## సొంత నిధులు పెట్టి జెసిబి తో రోడ్డు కు ఇరువైపుల ముళ్ళపొదలు తొలగించిన సర్పంచ్

**- మెన్ రోడ్డు మధ్యలో ఉన్న గుంతలను మొరబు వేసి పూడ్చిన సర్పంచ్**

ప్రతినిధి నాగల్ గిద్దనాగల్ గిద్ధ మండల పరిధిలోని ముక్తపూర్ గ్రామ సర్పంచ్ సుభాష్ చంద్రబోస్ సొంత నిధులతో గ్రామానికి వెళ్లే రోడ్డు కు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలు జెసిబి తో తొలగించి , రోడ్డు మధ్యలో అక్కడ అక్కడ గుంతలు పడితే మొరబు పోసి గుంతలు పూడ్చినారు.నారాయణఖేడ్ నుండి నాగల్ గిద్ధ వెళ్లే మెన్ రోడ్డు కు గుంతలు పడినయి. రాత్రి పూట వెళ్లే వాహన దారులకు ప్రమాదాలు జరుగుతున్నాయి కావున సర్పంచ్ సుభాష్ చంద్రబోస్ సొంత నిధులతో మెన్ రోడ్డు కు మధ్యలో గుంతలు పూడ్చినారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుభాష్ చంద్రబోస్, ఉప సర్పంచ్ టి. తులుషమ్మ, వర్డ్ మెంబర్లు పాల్గొన్నారు.



## పీపాడ్ పల్లి ఇంచార్జి సర్పంచ్ గా వడ్ల రవి కుమార్ బాధ్యతలు స్వీకారణ

జనవరి 21 రాయికోడ్ 21జనవరి)

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని పీపాడ్ పల్లి గ్రామ సర్పంచ్ గా గెలిచిన చాల్కి రాజు మరణించడంతో సర్పంచ్ పదవికి ఖాళీ ఏర్పడడంతో ఉప సర్పంచ్ గా ఎన్నికైన వడ్ల రవికుమార్ కు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మళ్ళీ సర్పంచ్ ఎన్నికలకు ప్రకటన విలువడే వరకు ఉప సర్పంచ్ కు ఇంచార్జి సర్పంచ్ గా బాధ్యతలు నిర్వర్తించాలని నియామక పత్రాన్ని గ్రామ కార్యదర్శి చేతుల మీదుగా పంచాయతీ కార్యాలయంలో అందించడం జరిగిందని కార్యదర్శి గోపి కృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమం లో వార్డ్ మెంబర్లు భాను, సాజీద్ మియా, నట్కారి ఈరన్న, బేగరి కళావతి, గోడేపల్లి శ్రీను, హస్నాబాద్ నాగరాజు, పానగారి యాదుల్, గంగారి విజయ్ మరియు గ్రామ పెద్దలు అంబూ పాటిల్, చందోబ నారాయణ, సంగమొల్ల విట్టల్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు తుంకుంట గ్రామంలో నగర సంకీర్తన

జహీరాబాద్, జనవరి 21:)అయోధ్య లోని శ్రీరామ మందిరం ప్రాణప్రతిష్ట జరిగి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం సాయంత్రం 7 గంటలకు జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో నగర సంకీర్తన నిర్వహించనున్నట్లు గ్రామ యువత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామంలోని శ్రీఆంజనేయ స్వామి మందిరం నుండి ఊరడమ్మ దేవాలయం వరకు సంకీర్తన చేస్తూ శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుందని, ఈ సందర్భంగా గ్రామంలోని హైందవ కుటుంబాలకు భగవద్గీత పుస్తకాలను అందజేస్తామని వివరించారు. ప్రతినిత్యం భగవద్గీత లోని తాత్పర్య సహితంగా ఒక శ్లోకం చిన్నారులకు అభ్యాసం చేయించాలని సంకల్పించినట్లు తెలిపారు. సంకీర్తన అనంతరం మహాప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. గ్రామంలో ప్రతి పౌర్ణమి రోజున ఈ కార్యక్రమాన్ని నిరాటంకంగా కొనసాగించనున్నట్లు గ్రామ హిందూ సంఘటన్ సభ్యులు జనార్దన్ రెడ్డి, ఓనం రెడ్డి, శివరాజ్, నర్సిములు, కిష్టన్న, అంజన్న, రాములు, నారాయణ లు వెల్లడించారు

## తెలంగాణ సాయుధ పోరాటగాథకు దృశ్యరూపం "గొల్ల రామవ్వ"

**- ఈనెల 25 నుంచి ఈటీవీ విన్'లో**

హైదరాబాద్, సింహగర్జన ప్రతినిధి, జనవరి 21 :



తెలుగుజాతి గర్వం, స్వర్గీయ భారత ప్రధాని - భారతరత్న పి.వి.నరసింహారావు రాసిన తెలంగాణ సాయుధ పోరాటగాథకు దృశ్యరూపం "గొల్ల రామవ్వ". ప్రఖ్యాత రచయిత ముళ్ళపూడి వెంకటరమణ తనయుడు ముళ్లపూడి వరా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ రోమాంఛిత వీరగాథను సుచేత డ్రీమ్ వర్క్స్ ప్రొడక్షన్ - వర్మ డ్రీమ్ క్రియేషన్స్ పతాకాలపై రామ్ విశ్వాస్ హనూర్కర్ - రాఘవేంద్రవర్మ (బుజ్జి) సంయుక్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. పేరొందిన పలు మీడియా సంస్థల్లో పనిచేసిన అనుభవం కలిగిన అజహర్ షేక్ ఈ చిత్రానికి కార్యనిర్వాహక నిర్మాతగా కీలక బాధ్యతలు నిర్వహించడంతోపాటు, సాహిత్యం సమకూర్చడం విశేషం ఇంతకుముందు ఈటీవీ విన్ కోసం "మౌనమే నీ భాష" చిత్రాన్ని నిర్మించి వీక్షకుల నుంచి విశేష ఆదరణ పొందిన టీమ్ నుంచి వస్తున్న "గొల్ల రామవ్వ" ఈనెల 25 (జనవరి 25) నుంచి ఈటీవీ విన్ లో స్ట్రీమింగ్ కానుంది. "తెలుగు సీతామాలక్ష్మి" తాళ్ళూరి రామేశ్వరి టైటిల్ పాత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోనున్న ఈ చిత్రానికి పి.ఆర్.ఓ : ధీరజ్-అప్పాజీ, సంగీతం : సాయి మధుకర్, ఛాయాగ్రహణం : గంగమోని శేఖర్, కూర్పు : రాఘవేంద్రవర్మ, రచన : బయ్యవరపు రవి, కార్యనిర్వాహక నిర్మాత - సాహిత్యం : అజహర్ షేక్, నిర్మాతలు : రామ్ విశ్వాస్ హనూర్కర్ - రాఘవేంద్రవర్మ (బుజ్జి), చిత్రనువాదం - దర్శకత్వం : ముళ్ళపూడి వరా.

## ప్రేమ మధురం టైటిల్ లోగో లాంచ్



హైదరాబాద్, సింహగర్జన ప్రతినిధి, జనవరి 21 : జె.ఎల్ 14 రీల్ సినిమా ప్రొడక్షన్స్ మరియు ఎన్.జి.ఆర్ సినిమా ప్రొడక్షన్స్ బ్యానర్లపై చంటి, దాక్షాయణి, సంధ్య, సుష్మా హీరో హీరోయిన్లుగా దర్శకుడు పరకోటి బాలాజీ దర్శకత్వంలో నిర్మాతలు షేక్ జలీల్ మరియు స్వామిదాస్ నాగరత్నం సంయుక్తంగా నిర్మించబోతున్న "ప్రేమ మధురం" చిత్ర టైటిల్ లోగో లాంచ్ కార్యక్రమం హైదరాబాద్ లోని ఫిల్మ్ ఛాంబర్ ప్రివ్యూ థియేటర్ లో విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ట్రెజరర్ ముత్యాల రాందాస్ మాట్లాడుతూ కొత్తగా సినిమాలు తీయడానికి వస్తున్న వారికి తమ సపోర్ట్ ఎల్లవేళలా ఉంటుందని, సినిమా టైటిల్ బాగుందని, ఈ సినిమా ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు. మరో ముఖ్య అతిథి తెలుగు ఫిల్మ్ ఛాంబర్ జాయింట్ సెక్రటరీ మోహన్ వడ్లపట్ల మాట్లాడుతూ చిన్నా పెద్దా తేడాలేకుండా కథ నచ్చితే ప్రేక్షకులు సినిమా హిట్ చేస్తున్నారని, కథ బాగుంది కనుక ఈ సినిమా కూడా హిట్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తారు. ఇంకా కార్యక్రమంలో పాల్గొన్న నిర్మాత జె.వి.మోహన్ గౌడ్, నిర్మాత నటుడు వింజమూరి మధు, జబర్దస్త్ నటులు గడ్డం నవీన్, పంచ్ ప్రసాద్, గరుడా రవీంద్ర, కోటేశ్వర రావు సినిమా సక్సెస్ కావాలని కోరుకుంటూ, చిత్ర యూనిట్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఫిబ్రవరి 5వ తేదీ నుంచి షూటింగ్ ప్రారంభం కాబోతున్న ఈ సినిమాలో చంటి, దాక్షాయణి, సంధ్య, సుష్మా, వింజమూరి మధు, గడ్డం నవీన్, పంచ్ ప్రసాద్ నటిస్తున్నారు. పరకోటి బాలాజీ దర్శకుడు, షేక్ జలీల్, స్వామిదాస్ నాగరత్నం నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే ఎంజీఆర్



పాతపట్నం

పాతపట్నం నియోజకవర్గ కేంద్రానికి చెందిన కొండల వరహాలమ్మ,కొరసవాడ గ్రామానికి చెందిన పూతి చంద్రభూషణ్ మాస్టారు ,హిరమండలం మండలం కల్లట గ్రామానికి చెందిన గిరడ రామారావు ,కిట్టలపాడు గ్రామానికి చెందిన బిర్లాంగి కోటేశ్వరరావు , గొర్లె పగడాలమ్మ,హిరమండలం మేజర్ పంచాయతీకి చెందిన చోడి సింహాచలం,ఎల్.యన్.పేట మండలం యంబరాం గ్రామానికి చెందిన పల్లి ఆదమ్మా, వెలమల సన్యాసి కిల్లరి కృష్ణారావుగ,శ్యామలాపురం గ్రామానికి చెందిన మజ్జి లచ్చమ్మ ఇటీవలే మరణించిన విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఎమ్మెల్యే పాటు ఆ ఆ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Published and Owned by Yandra Sri Veera Venkata Suneel Kumar, Door No : 14-1-52, Beside Union Bank of India, Main Road, Pithapuram, Kakinada District, AP, Pin : 533450. Cell - 9966655091. Registration No : AP-03-0000025, Email ID : kumarjournalist555@gmail.com, Editor : Dr Suneelkumar Yandra, Chief Editor : Maddirala Roja, www.simhagarjana.com